www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 10 డిసెంబర్ 2025 5 కాకినాడ

అన్నవరం దేవస్థానం ఇఒగా త్రినాథరావు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం దేవస్థానం నూతన కార్యనిర్వహణ అధికారిగా వేంద్ర త్రినాథరావును ప్రభుత్వం నియమించింది. ఈయన గతంలో సుమారు నాలుగేళ్లపాటు ఇక్కడ ఇఒగా విధులు నిర్వర్తించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలకు కార్యనిర్వాహణాధికారిగా సేవలందించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం ఆర్‌జెసిగా పని చేస్తున్నారు. ఆయన గురువారం ఇఒగా బాధ్యతలు స్వీకరిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకూ ఇఒగా విధులు నిర్వర్తించిన వీర్ల సుబ్బారావును తన మాతృ సంస్థ రెవెన్యూ శాఖకు బదిలీ అయ్యారు.

వేంద్ర త్రినాథరావు

పెంచింది గోరంత..ఖర్చులు కొండంత

-పెరుగుతున్న నిత్యావసరాల ధరలు

-పూర్తిస్థాయిలో అందని పౌష్టికాహారం

-అప్పలపాలవుతున్న కార్మికులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగంలో సమస్యలు మరింతగా పెరిగాయి. గతంలో నాడు నేడు పథకంలో పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులు జరగ్గా ప్రస్తుతం ఎటువంటి పనులు నిర్వహించడం లేదు. మరో వైపు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీనికి తోడు మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరుతెన్నుల్లో లోపాలు తాండవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల మిడ్డే మీల్స్ కోసం ప్రభుత్వం కొంత మేర పెంపుదల చేసింది. దీనిపై మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంది.

అరకొర పెంపుతో వండేదెలా..?

జిల్లాలో 1,253 పాఠశాలల్లో 1,33,258 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో ప్రయిమరీ విద్యార్థులు 36,832 మంది, యుపి విద్యార్థులు 9,552, హైస్కూలు విద్యార్థులు 86,874 మంది ఉన్నారు. జిల్లాలో సుమారు 2,424 మంది కార్మికులు విద్యార్థులకు భోజనాలు వండి సరఫరా చేస్తున్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.5.88 నుంచి రూ.6.19, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.8.17 నుంచి రూ.9.298 మాత్రమే పెంపుదల చేసింది. పెరిగిన ధరలు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పాఠశాల విద్యార్థులకు, ఆగస్టు నుంచి హైస్కూల్ విద్యార్థులకు అమలు అవుతాయి. ప్రస్తుత నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ స్వల్ప పెంపుదలతో వండి వడ్డించి పెట్టేది ఎలా అంటూ పలువురు కార్మికులు ప్రశ్నిస్తున్నారు. పప్పులు, కాయగూరలు, నూనె, గ్యాస్, పోపులు ఇలా అన్ని ధరలూ ఆకాశాన్ని అంటుతున్నాయి.

మార్కెట్లో ధరల మంట

మధ్యాహ్న భోజన పథకంలో ప్రతిరోజు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 100 గ్రాముల బియ్యం, 20 గ్రాముల పప్పులు, 50 గ్రాముల కూరగాయలు, 5 గ్రాముల ఆయిల్, హైస్కూల్ విద్యార్థులకు 150 గ్రాములు బియ్యం, 30 గ్రాముల పప్పులు 75 గ్రాముల కూరగాయలు, 7.5 గ్రాముల నూనె ఇవ్వాల్సి ఉంది. వీటితోనే మధ్యాహ్నం భోజనం పెట్టాల్సి ఉంది. ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.10 లోపు మాత్రమే మెనూ ఛార్జీలు విడుదల చేస్తుంది. పప్పులు, కూరగాయలు, ఆయిల్, బియ్యం ఇలా అన్ని సరుకులతో ఎలా వండి పెట్టాలనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉదయం పూట రెండు ఇడ్లీల టిఫిన్ చేస్తేనే రూ. 20 వరకు ఖర్చవుతున్న పరిస్థితి. భోజనానికి కనీసంగా రూ.60 ఉంటేనే గాని దొరకదు. అటువంటిది భావి భారత పౌరులకు కేవలం రూ.6 నుంచి 9 రూపాయలతో భోజనం ఎలా వండాలో ప్రభుత్వానికే తెలియాలని కార్మికులు వాపోతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు రూ.200, కిలో చింతపండు రూ.160, ఇక కూరగాయల ధరలు కేజీ రూ.50 నుంచి రూ.60పై మాటే. ఆయిల్ ధరలు సైతం ఆకాశాన్ని అంటుతోంది. గ్యాస్‌తో వండాలంటే కార్మికులు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో మధ్యాహ్న భోజన పథకానికి ఇస్తున్న మెనూ ఛార్జీలు ఏ మేరకు సరిపోతాయనేది ప్రభుత్వం పునరాలోచించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం బిల్లులు చెల్లింపులు నెలలు తరబడి పెండింగ్లో ఉంచుతుంది. దీంతో కార్మికులపై అదనపు భారం పడుతుంది. అప్పులు చేసి మెనూని అమలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. పిల్లలకు పౌష్టికాహారం వడ్డించాలంటే కార్మికులపైనే అదనపు భారం పడుతుంది. పైగా వారికిస్తున్న వేతనాలు అరకొరగానే ఉంటున్నాయి. అవి కూడా నెలల తరబడి పెండింగ్లో ఉంచుకున్నారు. కావున మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధను చూపాలని, మెనూ ఛార్జీలను పెంచి అమలు చేయాలను తల్లిదండ్రుల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి.

భోజనాలు వడ్డిస్తున్న మిడ్డే మీల్స్ వర్కర్స్ (ఫైల్‌ఫోటో)

మెనూ ఛార్జీలు పెంచాలి

మధ్యాహ్న భోజన పథకంలో పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెనూ ఛార్జీలను తక్షణమే పెంచాలి. అరకొర ఛార్జీలను మాత్రమే పెంచి చేతులు దులుపుకోవడం సరికాదు. కార్మికుల వేతనాల్లో ప్రయివేటు ఏజెన్సీలు కోత విధిస్తున్నాయి. తక్షణమే ప్రభుత్వం పథకంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

-చంద్రమళ్ల పద్మ, మిడ్డే మీల్స్ యూనియన్ నాయకురాలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జెఎన్‌టియుకె విసి సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్

వాలీబాల్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని జెఎన్‌టియుకెలో బుధవారం నుంచి సౌత్‌జోన్ యూనివర్శిటీల వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్నాయి. అందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్‌ఆర్‌కె.ప్రసాద్ వెల్లడించారు. మంగళవారం విసి చాంబర్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీలు 5 రోజుల పాటు జరుగును న్నాయని చెప్పారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల యూనివర్శిటీలకు చెందిన మొత్తం 138 జట్లు పాల్గొననున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 2,200 మంది క్రీడాకారులు పాల్గొనను న్నారని, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. డిసెంబరు 10 ఉదయం నిర్వహించే ప్రారంభ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. ఆదిత్య యూనివర్శిటీ, రాజీవ్ గాంధీ కళాశాల, జెఎన్‌టియుకెలో రెండు గ్రౌండ్లలో ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, క్రీడా మైదానాలు, వసతి సదుపాయాలు, వైద్య బృందాలు సిద్ధంగా ఉంచినట్లు నిర్వాహకులు చెప్పారు. నాకౌట్ పద్ధతిలో జరిగే ఈ పోటీలలో నాలుగు గ్రూపులుగా విభజించామని చెప్పారు. విజేతలైన ఆటగాళ్లకు నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పాల్గొన్న ప్రతీ క్రీడాకారుడికి ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తామని, దీనివల్ల ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని చెప్పారు. 2011 నుంచి జెఎన్‌టియుకెలో వివిధ రకాల క్రీడల పోటీ నిర్వహిస్తున్నామని, వాలీబాల్ పోటీలు నిర్వహించడం ఇదే తొలిసారి అన్నారు. ఈ సమావేశంలో స్టూడెంట్ స్పోర్ట్స్ విభాగ డైరెక్టర్ ఎ. కృష్ణ మోహన్, రెక్టర్ పి.సుబ్బారావు, ఒఎస్‌డి డి.కోటేశ్వర రావు, పి.వి.రమణ, జివి.రాజు, జి.శ్యామ్ పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

అసైన్డ్ భూముల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలను ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల రెవెన్యూ అధికారులు మంగళవారం పరిశీలించారు. అసైన్డ్‌భూముల్లో కొందరు అక్రమార్కులు మట్టిని తరలించుకుపోతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సైతం అసైన్డ్‌భూములకు చెందిన వారసులు మరోసారి ఆర్‌డిఒకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఆర్ఐ జి.రామకృష్ణ, విఆర్ఒ స్వరూప సంబంధిత అసైన్డ్ భూములను పరిశీలించారు. అసైన్డ్ యాక్ట్ ప్రకారం అసైన్డ్ భూములు లబ్ధిదారుల అనుభవంలో లేకపోతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆర్ఐ అన్నారు. అసైన్డ్ భూముల్లో మట్టిని ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు మీడియాతో మాట్లాడారు. మండలంలో మట్టి అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులు అసైన్డ్ భూములపై పడిందని అన్నారు. ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకుని గతంలో ఇచ్చిన లబ్ధిదారుల వారసులకు ఇవ్వాలని, మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రెవెన్యూ అధికారులకు సమస్యను వివరిస్తున్న ఈశ్వరరావు

టెట్ మినహాయింపు కోసం ప్రదర్శన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ సెంటర్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం ఆర్‌డిఒ కె.శ్రీరమణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సాయిరాం, అధ్యక్షులు సిహెచ్.సూరిబాబు, కార్యదర్శి పివివి.సత్యనారాయణ, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.సత్యవేణి, జి.వెంకట్రావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కెన్నడి, వి.శివశంకర్, సీతారాం, ఎం శివప్రసాద్, కె.సూరిబాబు, సామర్లకోట, కిర్లంపూడి, తుని, కోటనందూరు, జగ్గంపేట, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, గండేపల్లి మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - గుండెపల్లి

గ్రామంలో నెలకున్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహన్‌రావు అన్నారు. మంగళవారం మల్లేపల్లి పంచాయతీ సర్పంచ్‌గా దొమ్మ శ్రీను ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మల్లేపల్లి సర్పంచ్‌గా విధులు నిర్వహించిన బల్లిరెడ్డి వరలక్ష్మి గత నెల 17వ తేదీన మృతి చెందారని, ఆమె గ్రామానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ఉప సర్పంచ్‌గా ఉన్న దొమ్ము శ్రీను సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ దొమ్మ శ్రీను అన్నారు. అనంతరం గ్రామంలోని హైస్కూల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును మోహనరావు స్వయంగా పరిశీలించారు. వంటశాలలో భోజనాలు తయారు చేసే తీరును ఆయన పరిశీలించి నాణ్యమైన నిత్యవసర వస్తువులు వంటలకు ఉపయోగిస్తున్నారో లేదో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరేంద్ర, గ్రామ నాయకులు బలిరెడ్డి గంగరాజు, నరసింహమూర్తి, మహేష్, తెలగరెడ్డి భద్రరావు, తెలగరెడ్డి ప్రకాష్, త్రిమూర్తులు, కాటేపల్లి భద్రం, బాబులు, నూకరాజు, దుర్గారావు, రాంబాబు, కోటేశ్వరరావు, చింతపల్లి భద్రరావు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న దొమ్మ శ్రీను

పట్టు పరిశ్రమ కేంద్రం వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక పట్టు పరిశ్రమ కేంద్రం వద్ద రైతులు మంగళవారం ధర్నాకు దిగారు. వెయిట్ మిషన్ కాటా వల్ల తాము నష్టపోతున్నామని పట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టు రైతులు ఓరుగంటి శివవెంకటరమణ మాట్లాడుతూ పేరుకే ప్రభుత్వం పట్టు పరిశ్రమ కేంద్రం అన్నట్లుగా ఉద్దన్నారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన పట్టుగూళ్ళను అమ్ముకునేందుకు సరియైన కాటా లేక ప్రభుత్వం చేతిలో దళారులు వలె నష్టపోతున్నామని అన్నారు. ఇక్కడ కాటా 100 కేజీల పట్టుగూళ్ళకు ఎలక్ట్రానిక్ కాటా రెండు కేజీల ఎనిమిది వందలు తేడా ఉందని దీంతో పట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఇప్పటివరకు పట్టు రైతులు గుడ్లు గూడు కట్టక ఇబ్బంది పడ్డామని, ఇప్పుడు గూడు కట్టిన తరువాత అమ్ముకుందామంటే ఇలా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు రైతులకు రావలసిన ప్రోత్సాహకాన్ని ఇస్తామని చెప్పిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ నేటికీ అందించలేదన్నారు. దీంతో తహాశీల్దార్ రామ్‌కుమార్, ఎస్ఐ రామకృష్ణ పట్టు కేంద్రం వద్దకు చేరుకున్నారు. రైతులతో చర్చించారు. పట్టు రైతులకు రావలసిన ప్రోత్సాహకం, కాటాపై తూనికలు కొలతలు శాఖ అధికారులతో తనిఖీలు నిర్వహించి కలెక్టర్‌కి నివేదిస్తామని, ధర్నా విరమించాలని కోరారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు పాల్గొన్నారు

రైతులతో మాట్లాడుతున్న తహాశీల్దార్ రామ్‌కుమార్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మహిళా సంఘాలు పంట రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని డిఆర్‌డిఎ పీడీ జి.శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం స్థానిక మహిళ సమాఖ్య కార్యాలయంలో మహిళా రైతు సంఘాల నాయకులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పిఒ బోర్డు ఆఫ్ డైరెక్టర్లను ఎంపిక చేశారు. బోర్డు డైరెక్టర్‌లు అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు రాయ్, భరత్, ఎపిఎంలు అనిల్, గిడిజాల శ్రీనివాస్, సిసిలు, ఎంఎస్‌ఒబిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పీడీ

వైదిక క్రియల నిర్వహణలో రాజీ వద్దు

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి వారికి పర్వదినాల్లో చేయవలసిన వైదిక క్రియల నిర్వహణలో రాజీ పడకుండా నిర్వహించాలని దేవస్థానం ఛైర్మన్ ఐవి.రోహిత్ అన్నారు. మంగళవారం కొండపైన దేవస్థానం కార్యాలయంలో వైదిక కమిటీ సభ్యులు, సంబంధిత ఉద్యోగులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల జనవరిలో వచ్చే ముక్కోటి ఏకాదశి, సంక్రాంతి, భోగి ఉత్సవాలకు నిర్వహించవలసిన ప్రత్యేక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా సాంప్రదాయ రీతిలో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన అర్చకులు కోట సుబ్బయ్య, ఆలయ అధికారులు భాస్కర్, రామకృష్ణ, అప్పారావు, గణపతి ఇంజనీరింగ్ అధికారి వి.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇంద్రపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన స్టడీమెటీరియల్‌ను 1985, 1992 10వ తరగతి బ్యాచ్‌లకు చెందిన పాఠశాల పూర్వ విద్యార్థులు అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం పి.గిరిధర్‌గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు మేడిశెట్టి రామ్మోహన్, చింతపల్లి ఉదయభాస్కర్ , అనకాపల్లి గణపతి రావు, బొంతు లీలాకృష్ణ, పలివెల వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పూర్వ విద్యార్థుల కృషిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొండపల్లి భాను, కాకి అయ్యారావు, బేతాళం శ్రీనివాస్, యల్లబోయిన వీరభద్రం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను ఇస్తున్న పూర్వ విద్యార్థులు

పోక్సో చట్టంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సత్తమ్మ కాలనీలోని సాగర్ మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం చైల్డ్ హెల్ప్ లైన్, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తు, ఫోక్సో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం యు.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిడిపిఒ జి.ఉష, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహ ముక్తి భారత్ క్యాంపెయిన్ నవంబర్ 27న ప్రారంభమైందన్నారు. ఈ క్యాంపెయిన్ 2026 మార్చి 8 వరకు కొనసాగుతుందన్నారు. బాల్య వివాహాల దురాచారం పూర్తిగా రద్దయ్యేంతవరకు అవగాహన కల్పించవలసి ఉందన్నారు. ప్రజలందరూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జరిగే అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. బాలల విద్యాభివృద్ధి, బాలల భద్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడి సూపర్‌వైజర్ ఎ.మంగాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు దేవి, ఇందిర, లక్ష్మి, జయ, స్నేహ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు

నాగబాబు ఖాతాలో 3 పతకాలు

ప్రజాశక్తి - సామర్లకోట

తెలంగాణా రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియంలో ఇటీవల జరిగిన 7వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీల్లో సామర్లకోటకు చెందిన యాతం నాగబాబు 3 పతకాలు సాధించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 1500 మీటర్ల పరుగు పందెంలో వెండి పతకం, 800, 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పథకాలను సాధించినట్టు చెప్పారు. నాగబాబు ప్రస్తుతం పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ భీమవరం కార్యాలయంలో జిల్లా సహాయ మలేరియా అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటి వరకు 100 నుంచి 1500 మీటర్ల విభాగాల్లో పాల్గొని 20 బంగారు పతకాలు, 23 వెండి పతకాలు, 26 కాంశ్య పతకాలు వెరసి 68 పతకాలు సాధించినట్టు నాగబాబు చెప్పారు. నాగబాబును పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

మెడల్స్‌తో నాగబాబు

కార్టూ'నిజం'



ఉద్యమ ఆధార్‌పై అవగాహన

ప్రజాశక్తి - కోటనందూరు

స్థానిక వెలుగు కార్యాలయంలో ఉద్యమ ఆధార్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎపిఎం సూర్యకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎంఇపిఒ రాజేష్, ఎపిఎం విజయలక్ష్మి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు. మండల పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, హ్యాండ్లూమ్, వుడ్ వర్కర్స్, వెల్డర్స్ వంటి పరిశ్రమ అభివృద్ధికి ఉద్యమ ఆధార్ ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్ అందిస్తున్నదని అన్నారు. మండలంలో తొలి విడతగా 100, రెండవ విడత 100 మంది తయారీదారులను గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు ముక్కుడుపల్లి లోవలక్ష్మి, జడ్ కన్సల్టెంట్ పవన్, సూరిబాబు, సిసిలు, విఒలు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందజేస్తున్న అధికారులు

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం వైద్య సేవల కోసం వచ్చిన గర్భిణులకు కత్తిపూడి మహారాణి సత్రం సహాయంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మహారాణి సత్రం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ మహారాణి సత్రం ఛైర్మన్ శ్రీసోమరౌతు చంద్రమౌళి, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఎంపిపి భాస్కర్‌బాబు, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పైలా వైద్యులు పాల్గొన్నారు.

వికలాంగుల దినోత్సవంలో మాట్లాడుతున్న తహాశీల్దార్ వెంకటలక్ష్మి

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణంలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం కె.పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన సభలో తహాశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి మాట్లాడారు. వికలాంగుల పట్ల ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరు వికలాంగ బాలల అభివృద్ధికి చేయూత నివ్వాలన్నారు. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో వికలాంగ బాలలకు బహుమతులు అందజేశారు. డాక్టర్ ఎస్ఎన్.మూర్తి రూ.5 వేలు విలువగల స్పోర్ట్స్ కిట్టును అందజేశారు. యుటిఎఫ్ పట్టణ కమిటీ సహాయ సహకారాలు అందించింది. మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గెద్దం పెదకాపు, చంద్రమాంపల్లి జడ్‌పి హైస్కూల్ ఐఇడిఎస్ఎస్ టీచర్ భవాని, ఫిజియోథెరపిస్టు డాక్టర్ బి.అపర్ణ, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనంద్‌రావు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు ఇంజరం రాజరాజేశ్వరి రైస్ మిల్లును సందర్శించి రికార్డులు పరిశీలించారు. ప్రతిరైతు సేవ కేంద్రాల ద్వారా షెడ్యూలింగ్ చేసుకొని ధాన్యం అమ్మకాలు సాగించాలని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.విజయకుమార్, స్థానిక నాయకుడు ఆకెళ్ళ నాగేశ్వరరావు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సకాలంలో రేషన్‌ను అందించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

సకాలంలో లబ్ధిదారులకు రేషన్ అందేలా చూడాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం తుని మండలంలోని తేటగుంటలోని పలు రేషన్ దుకాణాలను సందర్శించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి, రెవెన్యూ, విద్యా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక 5వ వార్డులో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఎఇ పివి.సుధాకర్, కౌన్సిలర్లు విడదాసరి రాజా, ఆరేళ్ల వీరరాఘవ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో మరో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం భూపాలపట్నం హత్య కేసులో మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ వైఅర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. గత నెల ఐదో తేదీన కాకర అప్పారావును హత్య చేసి పరారైన కుళ్ళ నాగేశ్వరరావును గోకవరం రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బస్ షెల్టర్ వద్ద మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తన అన్నయ్య రాజిబాబుతో కలిసి అప్పారావును రాడ్లతో కొట్టి చంపినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ వెల్లడించారు.

ఫిజియోథెరపీ కేంద్రంలో చోరీ

ప్రజాశక్తి - కోటనందూరు

తుని మార్కెట్ యార్డు సమీపంలోని శ్రీ సుకన్య ఫిజియోథెరఫీ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. కేంద్రంలో ఉన్న రూ.30 వేల నగదును, ఈ కేంద్రానికి ఎదురుగా ఉన్న ఇంటిలో ద్విచక్రవాహనాన్ని దొంగలు ఎత్తుకుపోయారు. తుని ఎంపిపి బొప్పన రాము ఫిజియోథెరఫీ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. సిసి పుటేజీలను పోలీసులు పరిశీలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విజయబాబు తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - కోటనందూరు

తుని రైల్వే స్టేషన్‌లో అనుమానస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం తుని రైల్వే స్టేషన్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన అభిషేక్‌గా గుర్తించారు. అతని వద్ద రూ.52 వేలు నగదు ఉండటంతో అతనని ప్రశ్నించారు. సరియైన సమాధానం చెప్పకపోవడంతో అతనిని అరెస్టు చేసినట్లు రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. అతని నుంచి రూ.52 వేల నగదుతోపాటు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేస్తున్నామన్నారు. తనిఖీల్లో రాజమహేంద్రవరం క్రైం ఎస్ఐ సతీష్, ఎఎస్ఐ గోవిఒద, హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

490 కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - రౌతులపూడి

అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు, పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎంఎస్ఒ ప్రసాద్, ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలావున్నాయి.. మండలంలోని గిరిజం గ్రామానికి చెందిన చెక్కా సతీష్ ప్రజల నుంచి కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని రౌతులపూడికి ఆటోలో తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. 11 సంచుల్లో 490 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బియ్యం విలువ సుమారు రూ.22,775 ఉంటుందని ఎంఎస్ఒ ప్రసాద్ తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న సతీష్‌పై 6ఎ కేసు నమోదు చేసి,ఆటోను సీజ్ చేసినట్లు తెలిపారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలో విద్యార్థి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చేబ్రోలు హరే రామ్ నగర్‌కు చెందిన జాగు ప్రదీప్(17) గడచిన శనివారం సెల్‌ఫోన్‌తో ఇంటి వద్ద ఆడుతున్నాడు. చదువుకోకుండా తరచూ ఫోన్‌తో కాలక్షేపం చేయడం ఏంటని తండ్రి మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన ప్రదీప్ ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. ప్రదీప్ కోసం పరిసర ప్రాంతాలలోనూ బంధువుల ఇళ్లలోనూ వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుమారుడు అదృశ్యంపై అతని తండ్రి సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రదీప్ స్థానిక ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

పట్ట పగలే చోరీ

ప్రజాశక్తి - జగ్గంపేట

ఇల్లు అద్దెకు కావాలని వచ్చి మహిళపై దాడి చేసి పుస్తెలతాడు, మంగళ సూత్రాలు పట్టపగలే చోరీ చేసిన సంఘటన మంగళవారం స్థానిక శ్రీరామ్ నగర్‌లో చోటుచేసుకుంది. స్థానిక పులపర్తి సూపర్ బజార్ ప్రక్కన ఉన్న పైలా శ్రీమన్నారాయణ ఇంట్లోకి మధ్యాహ్నం సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఇల్లు అద్దెకు కావాలన్నారు. ఇంటి ఓనర్ భార్య సుబ్బ లక్ష్మి వారికి ఇల్లు చూపిస్తుండగా ఆమెపై మత్తుమందు స్ప్రే చేసి మెడలో ఉన్న సుమారు మూడు కాసుల బంగారంతో చేసిన ఆభరణాలను దోచుకుపోయారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలాన్ని ఎస్ఐ రఘునాథరావు పరిశీలించారు. సీసీ పుటేజ్ ఆధారంగా చోరీ వివరాలను సేకరిస్తున్నారు.

అత్యాచార ఘటనలో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరం గురుకుల బాలికల పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితునితో పాటు అతనికి సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. వివరాలను మంగళవారం ముమ్మిడివరం పిఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు గ్రామానికి చెందిన బాలిక గురుకుల పాఠశాలలో టెన్త్ చదువుతోందన్నారు. విద్యార్థిని ఇంటి సమీపంలో నివసిస్తున్న నిందితుడు మోకా గిరిబాబు అలియాస్ గిరి, నేరేడుమిల్లి అర్చనాదేవి ఈనెల 3న గురుకుల పాఠశాలకు వెళ్లారన్నారు. అక్కడి సిబ్బందికి బాబాయిగా నమ్మబలికి ఆమె ఆసుపత్రి నెపంతో వెంట తీసుకువెళ్లారన్నారు. బయటకు వెళ్లిన అనంతరం గౌరీపట్నం తీసుకువెళ్లి అక్కడి నుంచి అమలాపురంలోని గణపతి లాడ్జి తీసుకువెళ్లారన్నారు. లాడ్జి గుమాస్తా నాగవరపు వెంకటరమణ అలియాస్ బద్రి సహకారంతో బాలికపై గిరిబాబు రెండు సార్లు అత్యాచారానికి పాల్పడినట్లు విచారణలో గుర్తించామన్నారు. మర్నాడు గురుకుల పాఠశాలకు బాలికను తీసుకువచ్చి దించి వేశారన్నారు. ముందురోజు ప్రిన్సిపల్ దూడ దైవ శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని గిరిని అదుపులోకి తీసుకుని సిఐ మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలా సాగర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టామన్నారు. విద్యార్థిని ఆచూకీ గుర్తించినట్లు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి నిందితుడు గిరిబాబుతో పాటు అతనికి సహకరించిన అర్చనాదేవి, లాడ్జి గుమాస్తా వెంకటరమణలను సోమవారం అరెస్ట్ చేసి వారిని కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

యూరియా కోసం రైతన్న పాట్లు

ప్రజాశక్తి - పెదపూడి

స్థానిక పిఎసిఎస్ వద్ద యూరియా కోసం రైతన్నలు సోమవారం అర్ధరాత్రి నుంచీ ఎదురుచూపులు చూశారు. ఆధార్ కార్డులతో ను సొసైటీ వద్ద పడిగాపులు కాశారు. పెదపూడితోపాటు కైకవోలు, దోమాడ, కరకుదురు గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు మంగళవారం ఎరువుల కోసం పెద పూడి చేరుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ఒక రైతుకు రెండు బస్తాలు యూరియా మాత్రమే అందజేశారు. ఒక పక్క రబీ సీజన్ సాగు పనులు ప్రారంభం కావడంతో నారుముడులు, వెదసాగు, వరినాట్లు పనులు ప్రారంభం అయ్యాయి. గతంలో ఎన్నడు యూరియా కోసం ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొనలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు

ఈ సందర్భంగా సిఇఒ ఎం.దుర్గారావు మాట్లాడుతూ సొసైటీకి మొత్తంగా 40 టన్నుల యూరియా వచ్చిందని, నిబంధనల ప్రకారం ఒక్కో రైతుకు రెండు బస్తాలు అందిస్తున్నట్లు తెలిపారు.

జెసిని కలిసిన ఎపిఆర్ఎస్ఎ కార్యవర్గం

ప్రజాశక్తి - కాకినాడ

జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌ను ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో మమేకమై చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పితాని త్రినాథ్, సెక్రటరీ సాధనాల రామ్‌మోహన్, పరిపాలనాధికారి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసు డిబిఎ చైనులు, తహశీల్దార్లు చంద్రశేఖర్‌రెడ్డి, జితేంద్ర, ఎస్ఎల్ఎన్‌కుమారి,

జెసిని కలిసి అభినందిస్తున్న యూనియన్ నాయకులు

టి.దుర్గాప్రసాద్, ఎన్.నరేశ్, ఇతర రెవెన్యూ సిబ్బంది, ఎపిఆర్ఎస్ఎ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక రమణయ్యపేట లయన్స్ మల్టీ సర్వీసెస్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు, రూప దంపతుల చేతుల మీదుగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన మహిళలు ఆర్థిక అభివృద్ధికి కుట్టు మిషన్లను అందించడం జరిగిందన్నారు. పేదరికాన్ని జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలన్నారు. అనంతరం ఎపిఐఐసి కాలనీ ఉద్యానవనానికి క్లబ్ కోశాధికారి కొప్పర్తి సాయికృష్ణ సౌజన్యంతో రూ.2 లక్షల విలువ చేసే ఆట వస్తువులను ప్రారంభించారు. మొక్కలు నాటారు. క్లబ్ అధ్యక్షులు ఇండుగుల ప్రసాద్‌నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్ ఇవివి.ఈశ్వర్‌కుమార్, మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్, ప్రాంతీయ ఛైర్మన్ ప్రభుదాస్, జోన్ ఛైర్మన్ మిరియాల రామచంద్రన్, తలాటం రామచంద్రరావు, క్లబ్ కార్యదర్శి నాగేంద్రగాంధీ, మూర్తి, నాగిని పాల్గొన్నారు.

కాలువ తవ్వకాలను అడ్డుకున్న రైతులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

పోలేకుర్రు పరిధిలోని గాడిమొగ ఛానల్‌లో చేస్తున్న కాలువ ఆధునీకరణ పనులను పలువురు రైతులు మంగళవారం అడ్డుకున్నారు. తమ పొలాల వద్ద కాలువకు క్రాస్ బండ్ నిర్మించాలని పోలేకుర్రు నీటి సంఘం ఉపాధ్యక్షుడు సూరారపు సత్యనారాయణ, అడవి రాజు, వాసంశెట్టి నాగేశ్వరావు కోరారు. కాలువకు రెగ్యులేటర్ నిర్మించడానికి ఒప్పుకునేదిలేదని దిగువ ప్రాంత రైతులు భత్రాజు శ్రీను చెప్పడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పోలేకుర్రు నీటి వినియోగ దారుల సంఘం అధ్యక్షుడు అల్లూరి రామకష్ణంరాజు ఇరు పక్షాలతో మాట్లాడారు. ఈ నెల 12వ తేదీన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల అభిప్రాయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు, కరప

స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రంలో పిఎం సర్వ శిక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో గర్భిణీలకు మంగళవారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్, అనీమీయా రక్త పరీక్షలు నిర్వహించారు. గర్భిణులు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై డాక్టర్ కీర్తన అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో జనసేన నాయకులు గర్భిణులకు పండ్లు, గ్లూకోజ్, కూల్ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మానసదేవి, జనసేన నాయకులు బస చిట్టిబాబు, ఎం. సూరిబాబు, బి.గంగబాబు, పర్ల రాజా, జి.రాంబాబు, నాని, వీరబాబు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కరప పిహెచ్‌సిలో పిఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సర్పంచ్ సాదే ఆశాజ్యోతి దంపతులు పండ్లు, డ్రైఫ్రూట్స్ అందజేశారు. ప్రతి నెల గర్భిణులకు దాతల సహకారంతో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు అందిస్తున్న సేవలను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వలసపాకల సర్పంచ్ వాసంశెట్టి రామారావు, వైద్యులు డాక్టర్ అఫ్రోజ్, డాక్టర్ మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ మహిళా సాధికారత కమిటీ ఆధ్వర్యంలో మహిళా సమస్యలపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ వివిధ యాప్‌ల డిజిటల్ బ్రౌజింగ్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీ.జ్యోత్స్న డిజిటల్ హింస ఎలా జరుగుతుంది, ఇది సంభవించినప్పుడు సమస్యను ఎలా ఎదుర్కోవాలి, మహిళలు రోజువారీ జీవితంలో ఎదుర్కొంటున్న డిజిటల్ హింసను నివారించడానికి తీసుకోవలసిన నివారణ చర్యలపై అవగాహన కలింపచారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సమన్వయకర్త బి. రేణుకసాయిశ్రీ, డాక్టర్ ఎన్.దివ్య, డాక్టర్ పి.వినీల, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన అదనపు ఎస్ఐ రాజా

బాధ్యతలు స్వీకరించిన అదనపు ఎస్ఐ రాజా

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పోలీస్ స్టేషన్ అదనపు ఎస్ఐగా ఎం.రాజా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ట్రైనీ ఎస్ఐగా కిర్లంపూడి పోలీస్‌స్టేషన్లో బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం తౌలుత సిఐ ఎ.కృష్ణభగవాన్‌కు రిపోర్ట్ చేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఎస్‌పి బిందుమాధవ్‌ను కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా రాఘవన్

ప్రజాశక్తి - యానాం

యానాం మున్సిపల్ కమిషనర్‌గా పుదుచ్చేరికి చెందిన ఐ.రాఘవన్‌ను నియామిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది సూపరింటెండెంట్లు, తహశీల్దార్‌లకు పదోన్నతి కల్పించారు. పుదుచ్చేరి పరిశ్రమల శాఖలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాఘవన్ మున్సిపల్ కమిషనర్‌గా రానున్నారు.

పట్టు పరిశ్రమ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రంలో జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. పట్టు పరిశ్రమలో ఎలక్ట్రానిక్ మిషన్ కాటా వల్ల పట్టు రైతులు నష్టపోతున్నట్లు రైతులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో తూనికలు కొలతల శాక అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎలక్ట్రానిక్ మిషన్ ఇప్పటివరకు తూనికలు కొలతలు శాఖతో తనిఖీ చేయించలేదని, ఎలక్ట్రానిక్ కాటా 100 కేజీలకు రెండు కేజీల 800 తేడా చూపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో కాటాను సీజ్ చేశారు. పట్టుపరిశ్రమ కేంద్రంపై కేసు నమోదు చేస్తున్నట్లు జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి సయ్యద్ సలీం తెలిపారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లరేవు

అటవీ శాఖలో శిక్షణ పొందుతున్న ఎఫ్ఎస్ఒ, ఎఫ్‌బిఒలకు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని ఎపి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 12, 13 బ్యాచ్‌కి చెందిన ఎఫ్ఎస్ఒ, ఎఫ్‌బిఒ స్టడీ టూర్‌లో భాగంగా మంగళవారం కోరంగి అభయారణ్యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్ వన్యప్రాణుల సంరక్షణపై వారికి అవగాహన కల్పించారు. మడ అడవుల విశిష్టత, సముద్ర తాబేళ్ల రక్షణ, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజంపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.మహేష్ వివరించారు. ఈ ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరెడ్డి, సబ్ డిఎఫ్ఒ శ్రీరామారావు, ఎఫ్‌బిఒలు కె. మహేష్, డి.మహేష్‌బాబు, సిబిఇటి సిబ్బంది పాల్గొన్నారు.

12న అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ఈ నెల 12న శంకుస్థాపన చేయనున్నారని సర్పంచ్ ఎస్.కుమార్‌రాజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో హిందూ స్మశాన వాటికకు సిసిరోడ్డు, వేలంపాటి వీధిలో కోనేరు వద్ద సిసి రోడ్డు, బిసి కాలనీలోని నూకాలమ్మ గుడి వద్ద సిసి రోడ్డు, కొత్తపేటలో 50 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి ఎంఎల్ఎ శంకుస్థాపన చేస్తారని అన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక పాత పోలీసు స్టేషన్ వద్ద మంగళవారం నిర్వహించిన డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆర్థిక సాయంతో ఈ క్యాంటీన్‌లో జనసేన నాయకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, బొడ్డు కొండ వెంకటరమణ, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్, మేడి బోయిన గంగ, అంకం ఓంకృష్ణ పాల్గొన్నారు.

వివిధ భాషల్లో సౌలభ్యాన్ని గుర్తించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థులు వివిధ భాషల్లో ఉన్న సౌలభ్యాన్ని గుర్తించాలని స్థానిక అయోధ్యరామపురం మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామకృష్ణ సూచించారు. మంగళవారం భాషా వారోత్సవాల్లో భాగంగా స్కూల్ భాష క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి త్రిభాషా నైపుణ్యంతోపాటు వీలైనన్ని ఎక్కువ భాషలు నేర్చుకోవాలని సూచించారు. అప్పుడే భవిష్యత్‌లో ఉన్నత స్థానాన్ని సాధించగల్గుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.బబిత, ఎన్.హరినాథ్, జి.బేబీరాణి, వి.దుర్గాప్రసాద్ వివిధ భాషల్లో ఉన్న మాధుర్యాన్ని వివరించారు.

'పెసా'ను అనుసరించి పాలన చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట

గిరిజన ప్రాంతాల్లో 'పెసా' చట్టాన్ని అనుసరించి పరిపాలన సాగించాలని స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రం ఉప ప్రిన్సిపల్ జి.రమణ సూచించారు. మంగళవారం ఏజెన్సీ ప్రాంత ఐదు జిల్లాలలోని ఎంపిడిఒలకు పెసా చట్టంపై శిక్షణా కార్యక్రమం స్థానిక విస్తరణా శిక్షణా కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పరిపాలన మరింత మెరుగుపడేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. త్వరలోనే మండలానికి నలుగురు చొప్పున డిప్యూటీ ఎంపిడిఒలు, ఎంటిలకు శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ అనంతరం మండల స్థాయిలో విస్తృత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుశీల, ఫ్యాకల్టీ సభ్యులు చిన్నబ్బులు, నిహారిక, రాజశ్రీ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తుని మున్సిపల్ తొలి మహిళా చైర్‌పర్సన్ మృతి

ప్రజాశక్తి - కోటనందూరు

తుని మున్సిపాలిటీ తొలి మహిళా చైర్‌పర్సన్ బొండా రత్నావతి మంగళవారం మృతి చెందారు. 1987-1992 మధ్యకాలంలో తుని మున్సిపాలిటీ మొదటి మహిళా చైర్‌పర్సన్‌గా టిడిపి పక్షాన ఆమె విజయం సాధించారు. ఆమె మృతి పట్ల మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, యనమల రాజేష్, ఎనిగంటి సత్యనారాయణ, చింతమనేడు అబ్బాయి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

వైద్య విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిం ది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - పెదపూడి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వ్యక్తిగత సామాజిక అంశాలతో ప్రజా దర్బార్‌లో అర్జీలను అందజేశారు. అన్ని సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్రరెడ్డి, తహశీల్దార్ సీతాపతిరావు, ఎస్ఐ తులసీ రామ్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No.74/2022

Between:
నలమిల్లి శారదదేవి & Another ..Plaintiffs
మరియు
కర్రి ఆదిలక్ష్మి & Others ...Defendants

కర్రి ఆదిలక్ష్మి,
W/o. కర్రి రాధమాధవ రెడ్డి, వయస్సు 69 సం॥లు, గృహిణి, R/o. డోర్.నెం. 7-191-1, వుంపల్లి రోడ్డు, గొల్లల మామిడాడ, పెదపూడి మండలం. ...1st Defendant

పై నెంబర్‌లో 1st Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపిననూ, అదే అడ్రసులో ఉండి కూడా, సమన్లు తీసుకొనక త్రిప్పివేయుచూ కాలయాపన చేయుచున్నారు. సదరు 1st Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం పై కోర్టుకు **ది.05-01-2026 తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు** స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రఫీ.ఎ. కిద్వాయి, అడ్వకేట్
డో.నెం. 65-12-7, మెహర్ నగర్, కాకినాడ.
సెల్: 98852 55554

మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.492/2025

Between:
గొరుసు సత్యవేణి,
W/o. వెంకన్న, లాండ్ లార్డ్, డోర్.నెం.4-5-29, యేసు వారి స్ట్రీట్, కాకినాడ. ..ప్లెయిన్‌టిఫ్
మరియు
కొతుర్తి శ్రీ సారద సూర్య లక్ష్మి,
W/o. గొడి ఆదినారయణ మూర్తి, టీచర్, డోర్.నెం.54-5-5/11, యేసు వారి స్ట్రీట్, జగన్నాయక్‌పూర్, కాకినాడ. ...డిఫెన్‌డెంట్

పై నెంబర్‌లో Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్ పోస్ట్ ద్వారాను పంపిననూ, అదే అడ్రసులో ఉండి కూడా, సమన్లు తీసుకొనక త్రిప్పివేయుచూ కాలయాపన చేయుచున్నారు. సదరు Defendant కు నోటీసులు అమలు జరిగే నిమిత్తం పై కోర్టుకు **ది.06-01-2026 తేదిన ఉదయం గం. 10.30 ని॥లకు** స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రఫీ.ఎ. కిద్వాయి, అడ్వకేట్
డో.నెం. 65-12-7, మెహర్ నగర్, కాకినాడ.
సెల్: 98852 55554

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 630/2024

Between:
Vemagiri Deekshitha ...*Petitioner*
AND
Pennada Venkata Ratnam and Others ...*Respondents*

R-1: Pennada Venkata Ratnam, S/o. Venkateswara Rao, Hindu, aged 21 years, R/o. Door No. 1-282, Neelapalli Village, Near Krishna Temple, Tallarevu Mandal, Kakinada District.
(Driver of the Crime Vehicle bearing No. AP 39 UH 0036)

R-2: Pasupuleti Kranthi Kumar, S/o. Buchibabu, aged about 35 years, Occupation, R/o. D.No. 8-50/1, Biccavolu Road, Pedapudi (V), Mamidada, E.G.District.
(Owner of the Crime Vehicle bearing No. AP 39 UH 0036)

పై నెంబరు పిటిషన్‌లో 1, 2 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 12-12-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎస్.సత్యవాణి**
05-12-2025 అడ్వకేట్, రాజమండ్రి

IN THE COURT OF THE V ADDL JUNIOR CIVIL JUDGE.KAKINADA
E.P.No.215/2025 in O.S.No.696/2020

Between:-
Vasamsettey Venkata Lakshmi ...**Decree Holder**
And
Thutta Appalaraju ...**Judgment Debtor**

To.
Thutta Appalaraju, S/o.Neriyya, D.No.70-18-3/1E,Bondagunta(V) near V.S.Lakshmi Degree College, Kakinada, Kakinada District.

పై నెంబరు అమలు గ్రంధములో JDR అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.05-01-2026** తేదిన వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30ని॥లకు** పై శ్రీకోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు గ్రందము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)

Guthula Venkata Ramana
Kakinada Advocate, Kakinada
10-12-2025 Cell.9848172824

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
I.A.No.116/24 in E.P.No.63/2019 in O.S.No.246/2015

Between:-
కొంజర్ల కొండబాబు ... **పిటీషనర్/క్లయిమెంట్**
మరియు
గింజాల రాజు వగైరా ... **రెస్పాండెంట్**
రెస్పాండెంట్ నెం:2

2. పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు తండ్రి: ఆదినారాయణ,వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం,డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం

పై వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు కోర్టులో హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు అగుటలేదు. కావున 2వ రెస్పాండెంట్ **ది.16-12-2025వ సం॥రం॥** తేదీని ఉదయం **10.30ని॥లకు** కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.

వాయిదా:16-12-2025

జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
I.A.No.117/24 in E.P.No.63/2019 in O.S.No.246/2015

Between:-
కొంజర్ల కొండబాబు ... **పిటీషనర్/క్లయిమెంట్**
మరియు
గింజాల రాజు వగైరా ... **రెస్పాండెంట్**
రెస్పాండెంట్ నెం:2

2. పసుపులేటి అనీల్ అనే అనీల్‌కుమార్ అనే అప్పారావు తండ్రి: ఆదినారాయణ,వయస్సు 36 సం॥లు, హిందూ, వ్యాపారం,డో.నెం.5-15, బిసి కాలనీ, గంగాలమ్మ గుడి దగ్గర, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం

పై వ్యాజ్యంలో 2వ రెస్పాండెంటు కోర్టులో హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినా కోర్టుకు హాజరు అగుటలేదు. కావున 2వ రెస్పాండెంట్ **ది.16-12-2025వ సం॥రం॥** తేదీని ఉదయం **10.30ని॥లకు** కోర్టువారి యెదుట వ్యక్తిగతంగా గాని, ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియజేయడమైనది.

వాయిదా:16-12-2025

జి.డి. ప్రసన్నకుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 9395389211

ప్రజా ప్రకటన
(PUBLIC NOTICE)

నా క్లయింట్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తరపున మరియు వారి ఆదేశాల ప్రకారం, క్రింది విషయాలు ప్రజలకు తెలియజేయబడుచున్నవి.

లేటు చిన్నం రామకృష్ణ రెడ్డి గారు కుమారుడు శ్రీ చిన్నం సాయిబాబా రెడ్డి గారు హౌసింగ్ లోన్ కొరకు మా క్లయింట్ బ్యాంకుకు దరఖాస్తు చేసుకొని, భద్రతగా క్రింది వివరించిన ఆస్తిని సమర్పించారు.

సంబంధిత ఆస్తి

కాకినాడ నగరము, స్టేట్ గవర్నమెంట్ గెజిటెడ్ ఆఫీసర్స్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పరిధిలోని ప్లాట్ నెం. 154, (బ్లాక్ నెం. 8, వార్డు నెం. 2, టి.ఎస్. నెం. 48/1) గల స్థిరాస్తి.

లేటు శ్రీ.చిన్నం రామకృష్ణ రెడ్డి గారు, 1983 సంవత్సరంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (CGWB) నుండి పొందిన హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ సందర్భంగా పై ఆస్తిని తనఖా పెట్టినట్లు మా క్లయింట్కు తెలిసింది. రుణం పూర్తిగా తిరిగి చెల్లించి, అసలు పత్రాలు తిరిగి అందుకున్నప్పటికీ, మూల తనఖా విడుదల (రిలీజ్) సంబంధిత రికార్డుల్లో నమోదు కాలేదని గమనించబడింది. కాబట్టి, పై ఆస్తిపై ఏ వ్యక్తి, శాఖ లేదా అధికార సంస్థ (CGWB సహా) తమకు ఏవైనా అభ్యంతరాలు, హక్కులు, లీన్లు లేదా క్లెయిమ్‌లు ఉన్నచో, ఈ పబ్లిక్ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజుల లోపు వ్రాతపూర్వకంగా దిగువ సంతకందారునికి తెలియజేయవలసిందిగా అందరికి తెలియజేయడమైనది పై గడువులోగా ఎటువంటి అభ్యంతరాలు అందనియెడల, ప్రతిపాదిత తనఖాపై మరియు రుణ మంజూరులో ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా (No Objection) భావించి, మా క్లయింట్ తగిన విధంగా ముందుకు సాగగలరు.

గాదేపల్లి వెంకట సత్యనారాయణ
న్యాయవాది, రామచంద్రపురం
సెల్.9440103654

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం, రాజానగరం గ్రామ కాపురస్తులు మద్దూరి సురేష్ తండ్రి లేటు రామకృష్ణ అను నేను నాకు గల సీతానగరం మండలం కాటవరం గ్రామం రి.సనెం.199 రు దాఖలా (ప్రస్తుతం సబ్ డివిజన్ అనంతరం స.నెం.199/1) లింక్ డాక్యుమెంట్ ద.నెం.2723/1977 ఒరిజినల్ దస్తావేజును నేను జిరాక్సు తీయుంచుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నాకు గల లింక్ ఒరిజినల్ దస్తావేజు నెం.2723/1977 (SRO-రాజమండ్రి) ది.03-12-2025సం॥రం తేదిన పడిపోయినది. కావున దొరికిన వారు యీ క్రింది మొబైల్ నెంబరుకు తెలియజేయవలసిందిగా మనవి.

మద్దూరి సురేష్
సెల్.8885588144

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు LIC-HFL రాజమండ్రి శాఖ ఇచ్చిన సంజాయిషి ప్రకారం ఏవన్నందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై హౌసింగ్ లోన్ నిమిత్తం శ్రీ తాడ్డి చిన్నం నాయుడు S/o. జగ్గు నాయుడు మా క్లయింట్ వద్ద దరఖాస్తు చేసియున్నారు. సదరు ఆస్తి కొనుగోలు నిమిత్తం కందుల శ్రీనాథ్ వగైరాల నుండి విక్రయ అగ్రిమెంట్ ది.05-11-2025న పొందియున్నారు. శ్రీ కందుల శ్రీనాథ్ వగైరాల యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం.2907/1960 ది.25-07-1960 SRO రాజమండ్రి గల క్రయ దస్తావేజు పోయినది అని సదరు దస్తావేజు గురించి రాజమండ్రి ప్రకాష్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి Not Traced Out సర్టిఫికేట్‌ను 24-07-2017 వ తేదిన పొంది యున్నారు. కనుక ఈ దిగువ ఆస్తిపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల 7రోజులలో లిఖిత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్ వారికి తెలియపర్చవలెను.

షెడ్యూలు తూర్పుగోదావరి జిల్లా కడియం సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో చేరిన రాజమంహేంద్రవరం రూరల్, హుకుంపేట గ్రామ పంచాయితీకి చెందిన మోరంపూడి గ్రామం తాలూకు జి.మెరక ఆర్.యస్.నెం.33/1రుకు దర్మిలా సబ్-డివిజన్ కాబడిన ఆర్.యస్.నెం.33/1F పూరా య.1-74 సెంట్లు భూమిని ది. 09-02-2021 Pro. App.No. NLCR 012100152910 రుగా Land Convention చేయించి దరిమిలా రూడాగా వారిచే L.P.No.0074/023/1194/RUDA లే-అవుట్ చేయించిన ప్లాను దాఖలా ప్లాట్లులో ప్లాటు నెం.9రు చ.గ.296.72లు ఖాళీ స్థలమును హద్దులు. కొలతలు **తూర్పు:** అ 60-3లు లే అవుట్ ప్లాను దాఖలా 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** అ 41-7లు లే అవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.10రు స్థలం, **పడమర:** అ 60-0లు లేఅవుట్ ప్లాను దాఖలా ప్లాటు నెం.8రు స్థలం, **ఉత్తరం:** అ 47-6లు లె అవుట్ ప్లాను దాఖలా 12 మీటర్లు వెడల్పు గల రోడ్డు సదరు హద్దుల మధ్య చ.గ.296.72లుకు చ.మీ.248.09ర్ల స్థలమున్నూ యిందలి తరుజల పాషాణాది మామూలు యాజిమెంటు హక్కులతో సహా.

P.N.V.S సురేంద్రరెడ్డి
అడ్వకేట్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి
10-12-2025, సెల్.9848570002

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.ANo.988/2025 in O.S.No.150/2016

Between:-
మల్లిడి సుబ్బిరెడ్డి ...**పిటీషనరు/వాది**
మరియు
అల్లం భద్రం వగైరా ...**రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్**

టు:
కంఠమణి కాశీవిశ్వేశ్వరరావు, తండ్రి. వెంకట నరసింహరావు, వ. 85 సం.లు, డోర్.నెం.80-20-6, జె.ఎల్. రోడ్డు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావా గ్రంథములో మిమ్ములను 6వ ప్రతివాదిగా చేర్చుమని ఈనెంబరు దాఖలా పిటీషనరు/వాది కోర్టులో పిటీషను దాఖలు చేయగా, మీరు నోటీసు తీసుకొననందున శ్రీ కోర్టు వారు మీకు పై నెంబరు గ్రంథములో నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా జారీచేయించియున్నారు. పై నెంబరు కేసు పై కోర్టు వారి ఎదుట **ది.11-12-2025** వ సం॥రం తేదీకి వాయిదా ఉన్నది. కాబట్టి పై తేదీన ఉదయం **10.30** గంటల లగాయితు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.

చిటికిన కనక దుర్గారావు
ది.5-12-2025 **చిటికిన చంద్రశేఖర్**
పెద్దాపురం అడ్వకేట్స్, పెద్దాపురం.

మహారాజశ్రీ పెద్దాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.22/2024 in O.S.No.162/2022

Between:-
గుబ్బల వెంకటరమణ ...**డి.హెచ్.ఆర్.**
మరియు
దుంగా అప్పన ...**జె.డి.ఆర్.**

టు:
జె.డి.ఆర్. దుంగ అప్పన్న, తండ్రి పైడియ్య, వ. 26 సం.లు, డోర్.నెం.1-420, సూరంపాలెం గ్రామం, గండేపల్లి మండలం.

పై నెంబరు ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినప్పటికిన్నీ మీరు తీసుకొననందున మీకు పై నెంబరు ఇ.పి. గ్రంథములో శ్రీ కోర్టు వారు నోటీసును పేపరు పబ్లికేషన్ ద్వారా జారీ చేయించియున్నారు. పై నెంబరు ఇ.పి. గ్రంథము పై కోర్టు వారి ఎదుట **ది.15-12-2025**వ సం.రం తేదీకి వాయిదా అయివున్నది. కాబట్టి మీరు పై తేదీన ఉదయం **10:30** గంటల లగాయితు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్పు చెప్పబడునని ఇందుమూలముగా మీకు తెలియపరచడమైనది.

చిటికిన కనక దుర్గారావు
ది.4-12-2025 **చిటికిన చంద్రశేఖర్**
పెద్దాపురం అడ్వకేట్స్, పెద్దాపురం.